# కర్నూలు | నంద్యాల వార్త

2 జూన్ 2024 ఆదివారం, పేజీలు 4


## కొలనుభారతి క్షేత్రంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



**కొత్తపల్లి,జూన్1,ప్రభాతవార్త :** మండంలోని కొలనుభారతి క్షేత్రంలో కొలనుభారతి అమ్మవారికి చైత్రమాసం శుక్లపక్షము వసంతఋతువు వైశాఖమాసము వైశాఖ బహుళ నవమి,దశమి శనివారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి చారఘోషిణి నది జలాలతో జలాభిషేకం, కుంకుమార్చన,పుష్పార్చన,మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. వేసవి సేలవులు కావాడంతో భక్తులు సుదూర ప్రాంతాలనుంచి వచ్చి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం సప్తశి వాలయాలను దర్శించుకుని చిన్నారులకు వారి తల్లిదండ్రులు ఆలయ అర్చకుల సమక్షంలో బీజాక్షరాలు దిద్దించి 8 మంది చిన్నారులకు అక్షరాభ్యాసకార్యక్రమం నిర్వహించారు.

## మద్దిలేటిస్వామికి రూ.6.43లక్షల ఆదాయం

**బేతంచెర్ల ,జూన్ 1, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం రూ.6,43,929ల ఆదాయం చేకూరినట్లు ఈవో రామాంజనేయులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఇందులో భాగంగా తలనీలాలు, కేశఖండన, స్వామి అమ్మవార్ల దర్శనం, అభిషేకాలతోపాటు వివిధ సేవలు, విరాళాల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు. ఇందులో స్వామివారి ఆలయ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం గద్వాల పట్టణం ఒంటెలపేటకు చెందిన టి.మధుప్రవల్లిక, మద్దిలేటి అనే దంపతులు రూ.50వేలు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. అలాగే కర్నూలు పట్టణం గోపినగర్‌కు చెందిన ఎం.వి.శేషగిరి రాజు భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్యాన్నదానికి రూ.50వేలు విరాళాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు.

## వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు పర్కులేషన్ ట్యాంకుల నిర్మాణాలు



2లో

**నల్లమలలో వన్యప్రాణుల దాహా ర్తిని తీర్చేందుకు పర్కులేషన్ ట్యాంకుల నిర్మాణాలు చేపట్టినట్లు దీవనిపెంట సెక్షన్ ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీనివాసులు నాయుడు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం అటవీ రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు ఆదేశాల మేరకు దీవనిపెంట అటవీ సెక్షన్‌లోని నిచ్చెన్ల బావి, అటవీ ప్రాంతంలో రూ.50వేల నిధులతో పర్కులేషన్ ట్యాంకుల నిర్మాణం చేపట్టామన్నారు. ఇందులోకి సాంబార్ బేస్ క్యాంప్ దగ్గర ఉన్న బోరుబావి నుంచి సోలార్ సిస్టమ్‌తో నీటిని పైప్‌లైన్ల ద్వారా పర్కులేషన్ ట్యాంకుల్లో నింపుతున్నమన్నారు.**

చాగలమర్రి ,జూన్ 1, ప్రభాతవార్త:

# కౌంటింగ్ నిబంధనలు క్షుణ్ణంగా తెలుసుకోవాలి

### శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన




**కర్నూలు, జూన్ 01, ప్రభాతవార్త :** కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన నియమ నిబంధనలను గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన కౌంటింగ్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్ నిర్వహణపై కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్స్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ పై రూపొందించిన మెటీరియల్ ను పూర్తి స్థాయిలో చదువుకొని నియమ నిబంధనల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని కలెక్టర్ కౌంటింగ్ సిబ్బందిని అదేశించారు. మొబైల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేదన్నారు, ఒకవేళ తీసుకొని వస్తే అక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్స్ వద్దే వాటిని డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఈవిఎం కౌంటింగ్ హాల్లో 14 టేబుల్స్ ఉంటాయని, పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్యను బట్టి కౌంటింగ్ సమయంలో తేడా ఉంటుందన్నారు. రౌండ్ల వారీగా ప్రతి రౌండ్ పోల్ వివరాలను గట్టిగా ఏజెంట్లకు వినపడేలా అభ్యర్థుల వారీగా చదవాలన్నారు. ఈవిఎం కౌంటింగ్ సమయంలో కంట్రోల్ యూనిట్ ను ఔటర్ కేస్ లో ఉంచి కౌంటింగ్ సిబ్బంది ఇవ్వడం జరుగుతుందని, సీల్స్ తొలగించేటప్పుడు అడ్రెస్ ట్యాగ్ దారం దగ్గర మాత్రమే కత్తిరించాలని, గ్రీన్ పేపర్ సీల్ మీద ఉన్న నెంబర్ కట్ చెయ్యకుండా జాగ్రత్తగా సీల్ తొలగించాలని కలెక్టర్ కంట్రోల్ యూనిట్ చూపిస్తూ సిబ్బందికి అవగాహన కల్పించారు. కౌంటింగ్ తరువాత సదరు ట్యాగ్స్ తో మళ్లీ సీల్ చేసే అవకాశం ఉంటుందన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి బయటికి తెచ్చిన 17సి, కంట్రోల్ యూనిట్ మీద ఉన్న సీరియల్ నెంబర్ ను ముందుగా సరిపోల్చుకోవాలని స్ట్రాంగ్ రూమ్ నుంచి బయటకు తీసిన 17సి మాత్రమే ఫైనల్ గా పరిగణించబడుతుందని ఏజెంట్లకు వివరించాలన్నారు. కౌంటింగ్ సమయంలో కంట్రోల్ యూనిట్ ఆన్ చేసినప్పుడు డిస్ప్లే రాకపోతే ఆర్ఓకు సమాచారం ఇచ్చి ఆ రౌండ్ కు సదరు సిబ్బంది ఖాళీగా ఉంటారే తప్ప ఇంకొక మెషీన్ తెచ్చి కౌంట్ చేయడం జరగదన్నారు. డిస్ప్లేలో ఇన్వాలిడ్ అని వస్తే సిఆర్సి చేయలేదని అప్పుడు టోటల్ బటన్ నొక్కి 17సి, ఈవిఎంలో ఉన్న ఓట్లును సరిచూసుకున్న తరువాత మాత్రమే క్లోజ్ బటన్ నొక్కి రిజల్ట్ బటన్ నొక్కాలన్నారు, ఒకవేళ 17సి, ఈవిఎంలో ఉన్న ఓట్లకు వ్యత్యాసం ఉంటే సంబంధిత ఆర్ఓకు తెలపాలన్నారు. కౌంటింగ్ సమయంలో సిబ్బందికి వారి టేబుల్స్ వద్దకే భోజనం అందజేస్తామని కౌంటింగ్ కు అంతరాయం కలగకుండా సిబ్బంది సహకరించుకుంటూ కౌంటింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కి ముందు బ్యాలెట్ ఔటర్ కవర్ ఓపెన్ చేసినప్పుడు డిక్లరేషన్, బ్యాలెట్ ఉందా లేదా అని చెక్ చేయాలన్నారు.. ఒకవేళ డిక్లరేషన్ లేకపోతే ఇన్వాలిడ్ అని, డిక్లరేషన్ ఉండి అందులో ఓటరు సంతకం ఉంటే వ్యాలిడ్ అని తెలిపారు.. ఒకవేళ ఓటరు సంతకం లేకపోతే ఇన్వాలిడ్ గా పరిగణించబడుతుందన్నారు. తరువాత గెజిటెడ్ అధికారి సీల్, సంతకం ఉందా లేదా అని చెక్ చేసుకోవాలన్నారు. ఒకవేళ గెజిటెడ్ అధికారి సంతకం ఉండి డెసిగ్నేషన్ (హోదా)ను చేతితో వ్రాసినా లేదా సీల్ స్టాంప్ ఉన్నా అది వ్యాలిడ్ గా పరిగణించ వచ్చని తెలిపారు.. ఒకవేళ సంతకం కింద డెసిగ్నేషన్ సీల్ లేకపోతే, రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలన్నారు.. నూతనంగా సవరించిన ఎన్నికల కమిషన్ మార్గనిర్దేశకాల ప్రకారం ఫెసిలిటేషన్ సెంటర్లలో తీసుకున్న గెజిటెడ్ అధికారుల స్పెసిమన్ సిగ్నేచర్స్ రిజిష్టరులో ఉంటాయని, సదరు రిజిష్టర్లను ఆర్ఓలు అందుబాటులో ఉంచుకొని వాటిలో సదరు సంతకాన్ని సరిపోల్చుకున్న తరువాత మాత్రమే ఓటును వ్యాలిడ్ గా పరిగణించవచ్చునని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారులు సోమశేఖర్ రెడ్డి, మారుతి ప్రసాద్, సిద్ధలింగమూర్తి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సలీంబాషా, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపుకు సర్వం సన్నద్ధం

**-హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**-పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి డా. కె శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి**



2లో

**నంద్యాల, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి :** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఈనెల 4న నిర్వహించేందుకు అన్ని ఏరా ్పట్లు పూర్తిచేశామని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ డా.కె శ్రీనివాసులు పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో ఓట్ల లెక్కింపు కార్యక్రమంపై జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి మీడియా విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పార్లమెంటు అసెంబ్లీ, ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామన్నారు. నంద్యాల పట్టణ శివారు ప్రాంతంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో, నందికోట్కూరు శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గాలు శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో, నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గాలు ఫార్మసీ కళాశాలలో, డోన్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఓట్ల లెక్కింపుకార్యక్రమం జరుగుతుందన్నారు. ఈనెల 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు అనంతరం అరగంటకు ఈవిఎంల ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని కలెక్టరు తెలిపారు.

రాజకీయ పార్టీల ఏజెంట్లు జారీచేసిన పాసులు తీసుకొని గంట ముందు వచ్చే ్చలా రెండు పర్యాయాలు సమావేశం నిర్వహించి తెలియజేశామన్నారు. మొదట రాండ్మైజేషన్ పూర్తి అయిన కౌంటింగ్ సిబ్బందికి మొదటి దఫా శిక్షణ ఇచ్చామని ఈనెల 3న రెండవ రాండ్మైజేషన్ పూర్తిచేసిన వెంటనే రెండవ దఫా శిక్షణ ఇస్తామని కలెక్టరు వివరించారు. ప్రతి నియోజకవర్గానికి అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఒక కౌంటింగ్ హాల్, పార్లమెంటు సెగ్మెంట్‌కు మరోక కౌంటింగ్ హాల్ చొప్పున 12 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నంద్యాల పార్లమెంటు పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రతే ్యకంగా మరోక కౌంటింగ్‌హాల్‌ను కూడ సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రతికౌంటింగ్ హాల్‌కు 14 టెబుల్స్ చొప్పున రౌండ్ల వారిగా అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలు మీడియాకు వెల్లడిస్తామన్నారు. ఈవిఎంల ఓట్ల లెక్కింపు కోసం అసెంబ్లీకి 74 టెబుల్స్, పార్లమెంటుకు 75 టెబుల్స్, పోస్టల్ ఓట్ల లెక్కింపు కోసం అసెంబ్లీకి 21 టెబుల్స్, పార్లమెంటుకు 17 టెబుల్స్ చొప్పున ప్రతే ్యకంగా ఏర్పాటు చేశామని కలెక్టరు వివరించారు. ఓట్ల లెక్కింపు ఉత్కంఠంగా ఫలితాల వెల్లడి జూన్ 4న సాయంత్రం 5 గంటలలోపు పూర్తి అవుతుందని కలెక్టరు తెలిపారు. కౌంటింగ్ పరిసరాల పరిధిలో ఈనెల 7వ తేది వరకు 144 సెక్షన్ అమలులో ఉందని నలుగురు వ్యక్తులు మించి ఏవరు గుమికూడకుండ పకడ్బందిగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రశాంతవాతావరణంలో ఎవిధంగా పోలింగ్‌జరిగిందో అదేరీతిలో కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు అందరు సహకరించాలని కలెక్టరు కోరారు. జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి మాట్లా ్డుతూ కౌంటింగ్ సందర్భంగా రాజకీయ పార్టీలు, ప్రజలు పాటించాల్సి న నియమ నిబంధనలపై వ్యవహారించామన్నారు. హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు వారి ఏజెంట్లు మినహా ఏవరికి కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేదన్నారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్, 30 పోలీస్ యాక్టు అమలులో ఉంటుందన్నారు. కౌంటింగ్‌కు వచ్చే సిబ్బంది మొబైల్స్, ఇతర ఎలక్ట్రికల్ పరికరాలను అనుమతించమన్నారు. ఏజెంట్లు ఒకసారి కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశించిన తరువాత కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు బయటకు వెళ్లడానికి వీలులేదని ఏదైనా అనారోగ్యసమస్య ఉంటే ముందుగానే వారికి సంబంధించిన మందులు వెంట తెచ్చుకోవాలన్నారు. నియోజకవర్గాల నుంచి వచ్చే ఏజెంట్లు తప్ప మిగిలిన వారిని ఏవరిని అనుమతించమని ఎసీ ్ప స్పష్టం చేశారు. సోషల్‌మీడియాలో వచ్చే ఊహజనిత వార్తలను నమ్మి వాటికి స్పందించరాదన్నారు.

# హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**కౌంటింగ్ సందర్భంగా హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టరు శ్రీనివాసులుతో కలిసి ఎస్పీ విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు వారి ఏజెంట్లు మినహా ఇతరులేవరికి కౌంటింగ్ కేంద్రాల్లో అనుమతి లేదన్నారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్, 30 పోలీస్ యాక్టు అమలులో ఉంటుందన్నారు. కౌంటింగ్‌కు వచ్చే సిబ్బంది మొబైల్స్ ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు అనుతించమన్నారు. ఏజెంట్లు ఒకసారి కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశించిన తరువాత కౌంటింగ్ పూర్తి అయ్యేంతవరకు బయటకు వెళ్లడానికి వీలులేదని ఏమైన అనారోగ్యసమస్యలుంటే ముందుగానే వాటికి సంబంధించిన మందులు వెంట తెచ్చుకోవాలన్నారు. నియోజకవర్గాల నుండి వచ్చే ఏజెంట్లు తప్ప మిగిలిన వారిని ఏవరిని అనుమతించమని ఎస్పీ స్పష్టం చేశారు. నంద్యాల క్రైం, జూన్ 1, ప్రభాతవార్త :**



సోసల్ మీడియాలో వచ్చే ఊహాజనీత వార్తలను నమ్మి ఎట్టి పరిస్థితుల్లో వాటికి స్పందించరాదన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టె ప్రకటనలు, పోస్టు పెట్టి గొడవలకు కారణమైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత విజయోత్స వ ర్యాలీలు, కాకర్స్, టపాకాయలు కాల్చడానికి అనుమతి లేదన్నారు. టపాసులు, మరియు ఇతర పేలుడు పదార్థాలు ఎక్కడ నిల్వ ఉంచరాదని నిబంధనలు ఉల్లంఘీస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద ఇద్దరు ఎస్పీలు, ఒక అదనపు ఎస్పీ, డిఎస్పీలు 4, సిఐలు 23, ఎస్ఐలు 35 మంది, ఎఎస్ఐలు/హెడ్‌కానిస్టేబుల్ 68 మంది, పిసిలు 133 మంది, హోంగార్డులు 101 మంది విధుల్లో ఉంటారన్నారు. వీరితో పాటు స్పెషల్ పార్టీ బిఎస్ఎఫ్ బలగాలు, ఎఆర్ సిబ్బంది, ఎపీఎస్పీ సిబ్బంది కూడ విధుల్లోఉంటారన్నారు. జిల్లాలోని 75 సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ పికెట్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిపోలీస్‌స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ పార్టీలను, క్యూఆర్టీలను, స్పెషల్ పార్టీ టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. పార్టీ కార్యాలయాల వద్ద ప్రధాన పార్టీ అభ్యర్థుల వద్ద పోలీస్ భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రానికి వచ్చే మార్గాలను కూడ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆర్జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాల ప్రాంతం మొత్తం కౌంటింగ్ వరకు రెడ్‌జోన్‌గా ఏర్పాటు చేశామన్నారు. అన్యవ్యక్తులేవరు డ్రోన్లను ఎగురవేయరాదని నిబంధనలు ఉల ్లంఘీస్తే చట్ట ప్రకారం చర్యలుంటాయని తెలిపారు. కౌంటింగ్‌కు హాజరయ్యే అధికారులు, సిబ్బంది మీడియా మిత్రులకుచెందిన వాహనాలు ఆర్జీఎం హాస్టల్ క్యాంపస్‌లో పార్కింగ్ చేసుకోవాలనా ్నరు. డోన్ బనగానపల్లి నియోజకవర్గాలకు చెందిన టిడిపి పార్టీకి చెందిన వాహనాలు బిసి వెల్ఫేర్ స్కూల్‌లో, వైసీపీ పార్టీకి సంబంధించిన వాహనాలు ఎస్టీవెల్ఫేర్ స్కూల్‌లో పార్కింగ్ చేసుకోవాలని ఎస్పీ వివరించారు.

# మల్లన్న క్షేత్రంలో అటవీశాఖ భూవివాద కవ్వింపు !




అప్పట్లో ఈఓ, డిఎఫ్ఓ ప్రెస్‌మీట్(ఫైల్)

### నాటి ఒప్పందాలకు అటవీశాఖ తూట్లు పోడిచినట్లేనా...?

### శ్రీశైలదేవస్థానం వర్సెస్ అటవీశాఖ సరిహద్దుల వివాధం



2లో

**శ్రీశైలంప్రాజెక్టు,జూన్01,ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్న క్షేత్రంలో అటవీశాఖ భూ వివాద కవ్వింపు చర్యలకు తేరలేపింది...?సరిహద్దు స్థల బౌండ్రి పిల్లర్ల నిర్ధారణకు అటవీశాఖ పూనుకుంది. ఈక్రమంలోనే శ్రీశైలదేవస్థానం వర్సెస్ అటవీశాఖ అన్నట్లుగా జగడం ప్రారంబమైంది.అటవీశాఖ నా హద్దు ఇంత వరకు ఉంది కాబట్టి నాహద్దు నేను నిలువరించుకుంటనన్నట్లు పని ప్రారంభించింది.ఈక్రమంలోనే శ్రీశైలం టోల్ గేట్ వద్ద అటవీశాఖ రైంజ్ అధికారి నరసింహులు అటవిశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హద్దు నిర్ధారణకు జేసిపితో రోడ్డు త్రవ్వకాలను ప్రారంభించారు.ఇది కాస్త దేవస్థానం అధికారులు ఏఈఓ మల్లికార్జునరెడ్డి,పర్యవేక్షకులు శివప్రసాదు,చీఫ్ సెక్యూర్యుటి ఆఫీసర్ అయ్యన్నలు సంఘటన స్థలికి చేరుకోని వాగ్వివాదంకు దిగారు.అటవీశాఖ బౌండ్రి పిల్లర్ నిర్మాణాన్ని దేవస్థానం అధికారులు అడ్డుకోవడంతో తాత్కలికంగా నిలిచిపోయింది.సరిహద్దుల నిర్ధారణ పేరిట అటవీశాఖ చేసే హడావుడితో కొద్దిసేపు భక్తుల వాహనాలు నిలిచిపోయి ఇక్కట్లు పడ్డారు.ఈక్రమంలోనే దేవదాయశాఖ,అటవీశాఖ నాటి ఒప్పందాలకు అటవీశాఖ తూట్లు పోడినట్లేనా...? అంటుంది శ్రీశైలందేవస్థానం.అదే విధంగా గత రెండు నెలల క్రితం శ్రీశైలం టోల్ గేట్ వద్దకు శ్రీశైలం-నాగార్జున సాగర్ టైగర్ రిజర్వ ఫారెస్ట్ ఫీల్డ్ డైరక్టర్ బి.ఎస్.ఎన్ మూర్తి తమ సిబ్బందితో అక్కడికి చేరుకోని టోల్‌గేట్ అటవీశాఖ భూబాగం పరిదిలో ఉందని భక్తుల వాహనాల నుండి టోల్ రుసం వసూలు చేయకూడదని,వసూల్ చేస్తే దేవస్థానంపై కేసు నమోదు చేయాల్సి ఉంటుందని దేవస్థానం అధికారులను కూడా హెచ్చరించారు.మా సరి హద్దు నిర్ధారణ చేస్తామని దేవస్థానం వారికి తెలియపరచడం జరిగింది.ఈ నేపధ్యాంలోనే సరిహద్దు వివాదం చిలికి చిలికి గాలివానాల మారుతుందని చర్చానాయాంశంగా మారింది.స్థల హద్దును అటవీశాఖ నిలువరించే ప్రయత్నంలో దేవదాయశాఖ వర్సేస్ అటవీశాఖ అన్నట్లు సాగుతుంది స్థల వివాధం.ఈ నేపధ్యాంలోనే శ్రీశైలం దేవస్థానంకు,అటవీశాఖకు నడుమ ఎన్నో ఎండ్ల తరబడి ఉన్న భూ వివాధంకు ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మొహన్‌రెడ్డి,మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి,దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ,రెవిన్యూమంత్రి ధర్మాణ ప్రసాదరావుల సమక్షంలో పెండింగులో ఉన్న సుమారు 4500 ఎకరాలు భూమి దేవస్థానం అబివృద్ధి గురించి అవసరం అవుతుందని రికార్డులను పరిశీలించి ఏడి ల్యాబ్ సర్వే నిర్వహించమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఒక నెలరోజుల్లోనే సర్వేను పూర్తి చేసి సంపూర్ణంగా అనుకున ్నంతలోనే మూడు టీంలు పనిచేసి పూర్తి చేయడం జరిగింది.సర్వే పూర్తి అయిన అనంతరం ఓ సమావేశం కూడా నిర్వహించుకోని సంతకాలు కూడా చేసుకోవడం జరిగింది.అప్పట్లో దేవస్థానం అబివృద్ధిలో భాగంగా సాక్షిగణపతి వద్ద 50 ఎకరాల్లో పార్కింగ్ ప్లేసులను,హటకేశ్వరం వద్ద తిరుమల తిరుపతి తరహాలో టోల్‌గేట్ ఏర్పాటుకు ఆలోచనలు ఉన్నట్లు చర్చించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. శ్రీశైలదేవస్థానం,అటవీశాఖ మద్య నడుమ ఉన్న భూవివాధం ఓ కొలిక్కి వచ్చిందని భూమి అప్పగింతకు అటవీశాఖ సిద్దంగా ఉందని అటవీశాఖ ఆత్మకూరు డిప్యూటి డైరక్టర్ ప్రాజెక్టు టైగర్ ఆలెన్ చాంగ్ టెరాన్ ఐ.ఎఫ్.ఎస్,అప్పటి శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాదికారి సుదనకుంట లవన్న సంయుక్తంగా కలసి సాక్ష్యత్తు సుండిపెంట అటవీశాఖ కార్యలయంలో అతిధి గృహంలో 2023 వ సంవత్సరం ఫిబ్రవరి నెల 21 వ తేదిన విలేఖర్ల సమావేశంలో వెల్లడిపరిచారు.

## దివ్య సంస్కారాలు దేవుడిచ్చిన గొప్ప వరాలు....

**- కర్నూలు కతోలిక పీఠాధిపతులు ఘనశ్రీ గోరంట్ల జ్వాన్నేసు**



**ఆదోనిలీగల్, జూన్01, ప్రభాతవార్త;** జ్ఞానస్నానం, దివ్య సత్ప్రసాదం అనే దివ్య సంస్కారాలు దేవుడిచ్చిన గొప్పవరాలు అని కర్నూలు కతోలిక మేత్రాసన పీఠాధిపతులు మహాఘనశ్రీ గోరంట్ల జ్వాన్నేసు పేర్కొన్నారు. ఇటీవల కర్నూలు కతోలిక పీఠానికి 52వ పీఠాధిపతులుగా అభిషేకించబడిన ఆయన శనివారం ఆదోని పట్టణానికి విచ్చేశారు. కతోలిక బాలయేసు చర్చిలో జరిగిన రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్య సంస్కారాల కార్యక్రమానికి పీఠాధిపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రిలయన్స్ ట్రెండ్స్ దగ్గర నుంచి పీఠాధిపతికి భారీ ఊరేగింపుగా ఆర్‌సీఎం చర్చికి చేరుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. కతోలిక క్రైస్తవులకు దివ్య సంస్కారాలు దేవుడిచ్చిన అద్భుత వరాలు అన్నారు. ఆధ్యాత్మిక జీవితంతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. యేసుప్రభు కూడా తన శిష్యులకు దివ్య సంస్కారాలు అనే వరాలు ప్రసాదించడం జరిగిందన్నారు. దాదాపు అర్హులైన పిల్లలకు జ్ఞానస్నానం, దివ్యసత్ప్రసాదం అనే వరాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురువులు, కన్యస్త్రీలు, క్రైస్తవులు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

# బుల్లి పెట్టేలో భవితవ్యం-ఒక్కొక్క బుల్లిబాక్సుఇద్దరి రాజసం

**నంద్యాల, జూన్ 1,ప్రభాతవార్తప్రతినిధి :** సార్వత్రిక ఎన్నికలు గట్టము నేటితో ముగియనుండగా ఇక్కడున్న 12 మంది నాయకుల రాజసం 48గంటల్లో వారి భవితవ్యము బుల్లి పెట్టేలో దాగి యున్న రాజజాసము బయట పడనుంది. నంద్యాలలో జిల్లాలోని 7నియోజక వర్గాల అభ్యర్థులు పాణ్యం కలిపితే మొత్తం 7నియోజక వర్గాలుండగా అందులో పోలింగు మాత్రము నంద్యాల జిల్లాలోని 6నియోజక వర్గాలు మాత్రమే కలిశాయి కాబట్టి మొత్తం 12 మంది నాయకులుభవితవ్యం ఇక 48గంటల్లో తేలనుంది. నియోజక వర్గం మొత్తం 14 మంది అభ్యర్థులు నువ్వా నేనా అనే రీతిలో ప్రచారము మొదలు పోలింగు వరకు అలాగే చేపట్టారు. అయితే మే 13న వారి రాజసాన్ని ఓటర్లు బుల్లి బాక్సుకులో అమర్చారు.అయితే ఒక్కొక్కరి భవితవ్యం బయట పసడితే తేలుతుంది. ఎవరు ఇన్, ఎవరు ఔట్ అనేది తేలనుంది. అయితే ఈ ఎన్నికలు రెండు ప్రదాన ప్రాంతీయ పార్టిలైన తెలుగు దేశం,వౌసిపికు చివరి ఎన్నికలని మేదావులు అంటున్నారు. ఎవరు విజయం సాదించిన మరోక పార్టిక లైప్ ఉండదని ఓటర్లుఅంటున్నారు. ఈ సార్వత్రిక ఎన్నిల్లో జిల్లాలఅం 1711 పోలింగు కేంద్రాల్లో ఉండగా 1389307 మంది ఓటర్లు ఉన్నారు వీరందరు ఈ నెల 13 న పోలింగు రోజున జిల్లాలో మొత్తం 82శాతముపైగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముఖ్యంగ మహిళలు అదిక సంఖ్యంలో ఓటు వినియోగించుకున్నారు.అయితే నంద్యాల మాత్రము 75శాతము మాత్రమే పోలింగు జరిగింది.అలాగే పార్టిగలు9 కాకుండా వర్గాలతోనే ఓటింగు జరిగే ఏకైన నియోజక వర్గం అళ్లగడ్డం అక్కడ 81శాతము పోలింగు నమోదు కావడము విశేషము.మొత్తం 14 మందికి సంబందించిన రాజసం అంతా శాంతిరామ్: ఇంజనీరింగు, శాంతిరామ: మోడికల్, ఫార్మసి కాలేజిలోభద్ర పరచారము.ఈ నె 4వ తేది ఉదయం 8గంటలకే వీరి మొదటి రాత బయట పడుతుందని అంటున్నారు. అందులో బాగంగా నంద్యాల అసెంబ్లీ నియోజక వర్గంనకు సీనియర్ నాయకుడు యన్‌యండి ఫరూక్ ఇవి చివరి ఎన్నికలనని అయనే స్వయంగా చెప్పుకోచ్చారు. అలాగే అయన పోటీ చేసిన యువనాయకుడు శిల్పారవిచంద్రకిశోరురెడ్డి మాత్రమే మంచి ఊపుమీద ఉన్నారు.ఇక్కడ ఇద్దరి గెలుపులపై జోరుగా పందెలు జరుగుతున్నాయి. గెలుపు మాది కాదు మాతే అంటు విజయంపై దీమా వ్యక్తం చేస్తున్నారు. నాయకులు భవితవ్యం ఎక్కడ మొదలు పెట్టి ఎక్కడ ముగుస్తుందనేది అసక్తికరముగా మారింది.అందులో బాగంగా నంద్యాల నియోజక వర్గంలో మొత్తం 205197(75)శాతము పోల్ కాగా ఓట్ల లెక్కింపు నంద్యాల మండలంలోని పోలూరు నుండి ప్రారంభించనున్నారు మొత్తం 20రౌండ్ల లెకిృంపను ముగియనుంది,1నుంఇ 14 రౌండ్లు తోలిరౌండు పూర్తిగా నంద్యాల మండలంలోనివి పూర్తి చేస్తారు 15నుండి నందమూరి నగరు242పోలింగు బూత నుండి గోస్పాడు మండలంలోని ఓట్ల లెక్కింపుతో బివినగరులో ముగియనుంది. శ్రీశైలం నపుండి బుడ్డా



రాజశేఖరరెడ్డి, శిల్పాచక్రపాణిరెడ్డిలు తలపడ్డారు.శ్రీశైలం 162760ఓట్లుఉన్నాయి. పోల్ అయిన ఓట్ల శాతము 82.99 ఇక్కడ అత్మకూరు, శ్రీశైలం, మహానంది, బండిఅత్మకూరువెలుగోడు మండలాలు ఉన్నాయి. ఇక్కడ మొత్తం 23రౌండ్లలో ముగియనుంది.,అయితే శ్రీశైలంఓట్లతో మొదలై, మహానంది మండలం గాజులపల్లెతో ముగియనుంది. అలాగే ఎస్సి రిజర్వు నియోజక వర్గమైన నందికోట్కూరులో నిబందన ప్రకారము గిత్త జయసూర్య, డాక్టరు సుధీరు తలపడ్డారు. అయితే ఇక ఒకడ పేరుకు మాత్రమే ఎస్సి రిజర్వు కాని పెత్తనం మొత్తం అక్కడ ఇమోతుబడులదే వీరి కనుసాగల్లోనే పొలింగు కూడా జరిగింది.ఇక్కడ విజయం సాదించిన అక్కడ రాజసం అంతా వారిదే?ఇక్కడ 184892 పోలింగు శాతము 84 అయింది.ఇక్కడ నందికోట్కూరు కొత్తపల్లె పాములపాడు, మిడుతూరు, పగిడ్యాల,జూపాడుబంగ్లా ఉన్నాయి. మొత్తం 20రౌండ్లతో లెక్కింపు ముగుస్తుంది.మొదటి పగిడ్యాల మండలంలోని నెహ్రూరు నగరుతో అర ంభమై పాములపాడు మండంలోని వేంపెంట గ్రామంలో సుంకులమ్మ కొట్టాలతోముగుస్తుంది.

అళ్లగడ్డ నియోజక వర్గం ఇక్కడ పార్టిల కంటే వర్గాల మీదనే పోలింగు జరుగుతుంది. ఎరువ గెలిచిన పెద్దగా మెజార్టి కూడా రాదు.ఇక్కడ సిట్టింగ యంయల ఎ గుంగుల బ్రిజేంద్రనాదరెడ్డి ,మాజీ మంత్రి భూమా అఖిలప్రియలు తలపడుతున్నారు.ఇక్కడ మొత్తం దొర్నిపాడు,ఉయ్యాలవాడ, చాగలమర్రి శిరువెల్లచ, అళ్లగడ్డ మండలాలుండగా మొత ్తం 195582 ఓట్లు ఉండగా పోలింగు రోజున 84.06శాతము నమోదు అయ్యాయి. ఇక్కడ 21రౌండ్లతో లెక్కింపు జరుగుతంది. ఇక్కడ దొర్నిపాడు మండలంలోని గుండుపాలలనుండి అరంభమై చాగలమర్రి మండలంలోని డివనిపె ంటతో ముగుస్తుంది.

బనగానపల్లె నియోజక వర్గంలో సిట్టింగ యంయల్ఎ కాటసానిరామిరెడ్డి, మాజీ యంయల్ఎ బిసి జనార్దనరెడ్డిలు తలపడుతున్నారు. ఈ నియోజక వర్గం మొదటి నుండి టెక్షన్ టెక్షన్‌గా ఉంది. చివరికు పోలింగు రోజున ఏమి జరుగుతోందోఅని అందరూ ఊహించారు. కాని ప్రశాంతముగానే ముగిసింది. ప్రచారము కాస్త స్వల్పంగా జరిగిన పోలింగులో ఎలాంటి ఇబ్బందుల తలెత్తలేదు. కాని లెక్కింపు తర్వాత ఏమిటి అనేది ఇక్కడిఅందరిన కలచివేసో ్తంది? ఇక్కడి 203839 ఓట్లు ఉండగా పోలింగు రోజున 84.52శాతము బారీగా నమోదు అయింది,ఇక్కడ కోవెలకుంట్ల అవుకు కొలిమిగుండ్ల, బనగానపల్లె, సంజామల మండలాలుండగా బనగానపల్లెలోని పసుపల నుండి అరంభమై సంజామల మండలంలోని నొస్సంతో ముగియనుంది.

డోన్ నియోజక వర్గంపైనే అందరి దృష్టి ఉంది,అక్కడ రెండు సార్లు కెఈ కుఉటుంబముపై పోటీ చేసి విజయం సాదించిన బుగ్గన మళ్లి పోటీ చేస్తున్నారు. ఇప్పుడే కూడా తలపడ్డి మూడు నాల్గు సార్లు ముఖ్యమంత్రి కేంద్ర మంత్రులుగా పని చేసిన పెద్ద కుటుంబము కోట్లపైనే మల్లి తలపడ్డారు. ఇక్కడ అందరూ అనుకుంటున్నది అబివృద్ధికి సీనియార్టి,నిజీయితీపై పోటీ జరుగుతుంది. ఇది చాలా చూడదగ్గ పోటీ అంటు అందరు అంటున్నారు. ఇక్కడి 188169ఓట్లు ఉండగా 82.77శాతము పోల్ అయ్యాయి. ఇక్కడ 21రౌండ్లతో ముగియనుంది అందులో ప్యాపిలి నుండి ప్రారింభించి గోర్లగుట్టతో ముగియనుంది. మొత్తం మీద రెండు ప్రదాన పార్టిలైన వైసిపి టిడిపిలకు ఈ ఎన్నిలక లైప్ అండ్ సమస్యగా మారాయని చెప్పాలి. వీరిందని భవితవ్యము ఇక 48గంటల్లో తేలనుంది.చూద్దాం ఎవరిని రాజసం వరిస్తోంది మరి.

## జూన్ 4న ఇద్దరికి రాజసమే రైతులకు 4న వర్షాలు అరంభము - నాయకులకు 4న రాజసము

**నంద్యాల, జూన్ 1,ప్రభాతవార్తప్రతినిది :** రాష్ట్రంలో జూన్ 4న చాలా శుభమైన రోజు అ రోజు రైతుల బ్రతుకుబండి నడువడానాకి నైరుతి పవనాలు రాష్ట్రాన్ని తాక నుండి అదే రోజు 5సంవత్సరాలు ప్రజలను పాలించడానికి నాయకులు ఓటర్లు రాజసముఅనే కిరీటిము పెట్టనున్నారు. వివరాలోకి వెళ్లితే జూన్ 4వ తేది చాలా మంచి రోజు అని అందరు అంటున్నారు. రాజకీలయ నాయకులు 5సంవత్సరా లపాటు ప్రజలను పాలించడానికి వారు వేసిన ఓటు అనే అయుదము బయట పెట్టనున్నారు. అంటే 4వ తేదిన ఓట లెక్కింపు అరంభము అవుంది. అ రోజుకు ఓటర్లు వారికి 5సంవత్సరాల పాటు కిరీటము పెట్టబోతున్న రోజు అతే అ ఓటర్లు చల్లగా నాయకుడు చల్లగా ఉండాలంటే పకృతగి అనుకూలించాలి. అది లేక పోతే నాయకుడు ప్రజలు, ఓటర్లు ఎవరు లేకు అందు వల్ల అదే రోజు నైరుతి పవనాలు మన రాష్ట్ర ంను తాకనున్నాయి.ఈ నైరుతి పవనాలు ముందుగా రాయలసీమ ప్రాంతమును తాకతున్నాయి. రానున్న మూడు రోజుల్లో పశ్చిమ నైరుతి గాలులు రాన్ను మూడు రోజ.ఉల్లో రాయలసీమ జిల్లాఓ ప్రవేషించనున్నాయి. మూడు రోజుల పాటు సీమ జిల్లాలో బారీ వర్షాలు కురిసే అవకాశము ఉంటుంది.నేటి రాత్రి నుండి వర్షాలు పుంజుకోనున్నాయి.కోస్తా అంద్రమాత్రం వేడి గాలు వీచనున్నాయిఅయితే ఇదే రోజు అంటే నాయకులు భవితవ్యం కూడా తేలనుంది. ఎవరు రాజు అనేది ఓటరుల వేసి బుల్లి బాక్సుల నుండి బయటకు వస్తుంది..

## మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ సెలెక్షన్ లిస్టు విడుదల




**ఆవుకు, జూన్ 1, ప్రభాతవార్తః** ఆవుకు పట్టణంలోని ఏపీ మోడల్‌స్కూల్ ఇంటర్మీడియట్ మొదటి సంవత ్సరం ప్రవేశం కొరకు సెలెక్షన్ లిస్టు విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ హేమిమా తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సెలెక్షన్ లిస్టును మెరిట్ కమ్ రోస్టర్ అధారంగా తీసుకోవడం జరిగిందని గ్రూప్‌కు 40 సీట్ల చొప్పున 4 గ్రూప్‌ల్లో 160 మంది విద్యార్థులకు సీట్లు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. సెలెక్షన్ లిస్టును స్కూల్ నోటీస్ బోర్డులో ఉంచడం జరిగిందని ఆమె తెలిపారు. సెలెక్టు అయిన విద్యార్థులు రేపటి నుండి కళాశాలలో చేరవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఏదైనా సందేహాలు వుంటే కళాశాల పనివేళల్లో సంప్రదించగలరని ఆమె తెలియజేశారు. అదేవిధంగా 2024-25 విద్యాసంవత ్సరానికి ఆదర్శ పాఠశాలలో 7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం నోటీఫికేషన్ విడుదల అయిందని ఆమె తెలిపారు. విద్యార్థులు జూన్ 8వ తేదిలోపు పాఠశాలలో అప్లయి చేసుకోవాలని, జూన్ 9న నిర్వహించే ప్రవేశ పరీక్షలకు అప ్లయి చేసుకున్న విద్యార్థులు హాజరుకావాలని ఆమె తెలియజేశారు.

## వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు పర్కులేషన్ ట్యాంకుల నిర్మాణాలు

**(మొదటి పేజీ తరువాయి)** వేసవిలో ఈ నీటిని అడవిలో ఉన్న వివిధ రకాల జంతువులు తాగుతున్నట్లు ఆ ప్రాంతంలో ఏర్పాటుచేసిన ట్రాప్ కెమెరాల్లో దృశ్యాలు నమోదయ్యాయన్నారు. అలాగే వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన సాసర్ ఫిట్స్‌ల్లో నీరు ఎప్పటికప్పుడు నింపుతూ జంతువుల దాహార్తిని తీర్చుతున్నమన్నారు. ఏ అటవీ ప్రాంతంలో లేని విధంగా మొట్టమొదటిసారిగా రుద్రవరం అటవీరేంజ్ పరిధిలోని డీవనిపెంట అటవీ సెక్షన్‌లోని నిచ్చెనమెట్ల బావి ప్రాంతంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. తరుచు ఈ ప్రాంతాలను సందరి ్శస్తూ వన్యప్రాణుల మనుగడకు అటవీ సంరక్షణ చేస్తున్నమని తెలిపారు. ఈ సమావేశంలో బీట్ ఆఫీసర్లు మదనగోపాల్, సుభాష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఓట్ల లెక్కింపుకు సర్వం సన్నద్ధం

**(మొదటి పేజీ తరువాయి)** సోషల్ మీడియాలో రెచ్చగొట్టె ప్రకటనలు పోస్టులు పెట్టి ఏదైనా గొడవలకు కారణమైతే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత విజయోత్సవ ర్యాలీలు, క్రాకర్స్ కాల్చుటకు అనుమతి లేదన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎస్పీ, ఒకఅదనపు ఎస్పీ, డిఎస్పీలు 4, సిఐలు 23, ఎస్ఐలు 35, ఏఎస్ఐ/హెచ్‌సిలు 68, పిసిలు 133, హెచ్‌సిలు 101 మంది విధుల్లో ఉంటారన్నారు. వీరితో పాటు స్పెషల్ పార్టీ బిఎస్ఎఫ్ బలగాలు, ఏఆర్ సిబ్బంది, ఎపీఎస్పీ సిబ్బంది కూడ విధుల్లో ఉంటారన్నారు. జిల్లాలోని 75 సమస్యాత్మక ప్రాంతాల్లో పోలిస్‌పికెట్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాల ప్రాంతం మొత్తం కౌంటింగ్ వరకు రెడ్‌జోన్‌గా చేసి అమేరకు చర్యలు తీసుకుంటామన్నారు. అన్యవ్యక్తులేవరు డ్రోన్లను ఎగురవేయరాదని నిబంధనలు ఉల్లంఘీస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. కౌంటింగ్‌కు హాజరయ్యే అధికారులు, సిబ్బంది, మీడియా మిత్రులకు చెందిన వాహనాలు ఆర్జీఎం హాస్టల్ క్యాంపస్‌లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. శ్రీశైలం, నంద్యాల, ఆళ్లగడ్డ, నందికోట్కూరు నియోజకవర్గాలకు సబంధించిన వారి వాహనాలు, పార్టీల వారిగా కేశవరెడ్డి స్కూల్‌లో నిర్ధ్శించిన ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలని ఎస్పీ సూచించారు. డోన్, బనగానపల్లె నియోజకవర్గాలకు చెందిన టిడిపి పార్టీకి చెందిన వాహనాలు బిసి వేల్పేర్ స్కూల్‌లో, డోన్, బనగానపల్లె నియోజకవర్గాలకు చెందిన వైసీపీ పార్టీకి చెందిన వాహనాలు ఎస్టీ వేల్పేర్‌స్కూల్‌లో పార్కింగ్ చేసుకోవాలని ఎస్పీ వివరించారు.

## క్షయ నివారణ టీకాలు వేయడంలో నిర్లక్ష్యం తగదు



**కొత్తపల్లి,జూన్1,ప్రభాతవార్త :** క్షయ నివారణ టీకాలు వేయడంలో నిర్లక్ష్యం చేయరాదని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ వైద్యసిబ్బందికి సూచించారు. ఆయన శనివారం మండలంలోని కొత్తపల్లి,గోకవరం ఆరోగ్యకేంద్రాలను తనిఖీ చేసి దస్త్రాలను పరిశీలించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ప్రసావాలు జరుగుతున్నాయా లేదా అని ఆరా తీశారు.ప్రభుత్వ వైద్యశాలలోనే ఎక్కువ ప్రసవాలు జరిగేవిధంగా చూడాలని సిబ్బందికి సూచాంచారు..రోగులకు ఇబ్బందులు లేకుండా సేవలందించాలని వైద్యసిబ్బందికి సూచించారు.అనంతరం ఎదురుపాడు గ్రామంలో జరుగుతున్న 104 ఉచిత వైద్యశిభిరాన్ని తనిఖీ చూసి అందుబాటులో ఉండవలసిన మందులు,టీకాలు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు.క్షయ నివారణ టీకా వంద శాతం త ్వరగా పూర్తిచేయాలని వైద్యసిబ్బందికి సూచించారు.గ్రామాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలకుఅవగాహాన కల్పించి పరిశుభ్రంగా ఉంచుకొనేల చూసి వ్యాదుల బారిన పడకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనేషన్ అధికారి ప్రసన్న లక్ష్మి, డీపీయం సునీత,అనిమియా మానిటరింగ్ అధికారి శ్రీజ వైద్యులు మహమ్మద్ భేగ్,దీపానాగవేణీ, విజయేంద్ర,సీహెచ్ఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు - వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి



**బనగానపల్లెరూరల్ ,జూన్ 1, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి శ్రీ ఆభయాంజనేయస్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముందుగా గుండం శేషిరెడ్డి ఆలయానికి చేరుకోగానే ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆలయ అర్చకులు ఆయనకు శాలువలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు గుండం శేషిరెడ్డి చేత శ్రీ స్వామివారికి అభిషేకాలు మరియు తమలపాకులతో అర్చనలు నిర్వహింపజేశారు. తదనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేసి వేదపండితులు గుండం శేషిరెడ్డి వేద ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో రాఘవయ్య, నాగరాజు శెట్టి, కాటసాని పుల్లారెడ్డి, జగదీశ్వరరెడ్డి, వెంకటరామిరెడ్డి మరియు భజన బృందం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న క్షేత్రంలో అటవీశాఖ భూవివాద కవ్వింపు...!



**(మొదటి పేజీ తరువాయి)**

అప్పట్లో అటవీశాఖ,రెవినూ ్యశాఖ,దేవదాయశాఖ,సర్వేఅండ్ ల్యాండ్ శాఖ,తదితర శాఖలు ఓప్పందంలో సంతకాలు కూడా చేయడం జరిగింది.ఈ సరిహద్దు వివాదంకు ఇరు శాఖల సమన్వయంతో చర్చించుకోని సమస్య పరిస్కార దిశగా పనిచేయగలిగితే బాగుంటుందని భక్తులు కోరుతున్నారు.

అటవీశాఖ ఆత్మకూరు డి.ఎఫ్.ఓ వివరణ:-శ్రీశైలందేవస్థానం,అటవీశాఖ సరిహద్దు బౌండ్రిపిల్లర్ల వివాధంపై ఆత్మకూరు అటవీశాఖ డి.ఎఫ్.ఓ సాయిబాబాను ప్రభాతవార్త చరవాణీ ద్వారా వివరణ కోరగా గత ఏడాదిలో జరిగిన సర్వేల ప్రకారమే శ్రీశైలం టోల్‌గేట్ మా పరిదిలోకి వస్తుంది కాబట్టి మేము బౌండ్రి పిల్లర్ల ఏర్పాటుకు పనులు చేయడం జరుగుతుందని అన్నారు.సరిహద్దులకు సంబందించిన మ్యాప్‌లు కూడా ఉన్నాయన్నారు.

## ధర్మవరం సుబ్బారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టంగుటూరి శీనయ్య



**బనగానపల్లెరూరల్ ,జూన్ 1, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి జన్మదినం సందర్భంగా టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య శనివారం ఆయన స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ధర్మవరం సుబ్బారెడ్డి భవిష్యత్తులో ఇటువంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో టీడీపీ పార్టీలో ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ధర్మవరం సుబ్బారెడ్డి డోన్ నియోజకవర్గంలో టీడీపీ పార్టీ బలోపేతానికి చేసిన కృషి ఎనలేనిదని ఆయన అన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో ధర్మవరం సుబ్బారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో విరాజిల్లాలని టంగుటూరి శీనయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు మల్లారెడ్డి, మీరాపురం బత్తుల భాస్కర్‌రెడ్డి, లాయర్ నాగేంద్రారెడ్డి, జోలాపురం హరి, యనకండ్ల ఖాదర్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో.. డాక్టర్ ప్రసన్నలక్ష్మి సేవలు మరువలేనివి...!






**ఆత్మకూరు జూన్ 1 ప్రభాతవార్త :** వైద్యులను దేవుళ్ళతో సమానంగా పూజిస్తారు ఒక ప్రాణాన్ని కాపాడాలన్న... పురటిబిడ్డ ప్రాణానికి ఊపిరి పోయాలన్న ఆవృతి డాక్టర్లకే సాధ్యమవుతుందని చెప్పవచ్చుఁజిసామాన్యమైన జీవితంలో జన్మించి ఉన్నత చదువులు చదివి డాక్టర్ వృత్తిలో అత్యున్నత స్థానాన్ని సంపాదించుకొని ప్రజాసేవకే అంకితమైన డాక్టర్ ప్రసన్న లక్ష్మి పై పాఠకులకు ప్రత్యేక కథనాన్ని అందించనుంది... శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తూ వైద్యశాలకు వచ్చే రోగులకు గర్భిణీ మహిళలకు అన్ని వేళల్లో వైద్య సేవలు అందించడంలో ముందుకు వెళు ్తన్నారు ముఖ్యంగా నల్లమల అటవీకి సమీపాన ఉన్న గ్రామీణ ప్రాంత గర్భిణీ మహిళలకు పురటి బిడ్డకు జన్మనివ్వలంటే ఈ వైద్యశాలను తప్పనిసరిగా రావాల్సి ఉంటుంది వైద్య వృత్తిలో ఉన్న వైద్యురాలు తల్లి బిడ్డ సురక్షితంగా ప్రాణాలు కాపాడేందుకు తాము నిర్వహిస్తున్న విధి నిర్వహణపై ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా ప్రాణానికి ప్రాణంగా పెట్టుకొని అమ్మ ప్రేమను చూపించే విధంగా గర్భిణీ మహిళలకు సాధారణ ప్రసూతి చేయడం గర్వకారణం అని చెప్పవచ్చు ప్రస్తుతం మెడిసిన్ మాఫియా జరుగుతున్న ఈ రోజుల్లో 100లో పదిమంది ప్రజాసేవకే అంకితమయ్యారు నల్లమల్ల అటవీ ప్రాంతంలో జీవిస్తున్న చెంచు గిరిజన మహిళలకు సరైన వైద్య సేవలు అందిస్తూ వారి సంతతి పెంచే విధంగా ఆత్మకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రసన్న లక్ష్మి అందిస్తున్న సేవలు మరువలేని అంటూ పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు గత మూడు రోజుల క్రితం ఆత్మకూరు మండలంలో ని ఓ చెంచు గూడానికి చెందిన మహిళా గర్భవతిని తల్లి బిడ్డను సురక్షితంగా ప్రాణాలు కాపాడేందుకు కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలకు పంపించడం జరిగింది అయితే అక్కడ మాకు తెలిసిన వాళ్ళు ఎవరు లేరు అంటూ తిరిగి మళ్లీ ఆత్మకూరు సామాజిక వైద్య కేంద్రానికి వచ్చారు ఇక్కడ కొంతమంది అజ్ఞాత వ్యక్తులు వైద్యవృత్తిలో ఉండే కొందరిని అవమానకరంగా అవలీలన చేయడం జరిగింది ఈ అజ్ఞాత వ్యక్తులు విధి నిర్వహణలో ఉండే వైద్యులనే లెక్క చేయలేదు కేవలం తప్పుడు ఆరోపణలు చేస్తూ డాక్టర్ వృత్తినే అవమానిస్తున్న ఈ రోజుల్లో అలాంటి విషయాలు ఏవి పట్టించుకోకుండా తల్లి బిడ్డ ప్రాణాలే ముఖ్యం అంటూ నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు 108 వాహనంలో తరలించారు అక్కడ అరకొర మౌలిక వసతులు ఉండడంతో అక్కడున్న వైద్యులు తిరిగి కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించడంతో చెంచు గిరిజన మహిళ ప్రసూతి కావడంతో తల్లి బిడ్డ సురక్షితంగా ప్రాణాలతో బయటపడడంతో అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది ఏది ఏమైనాప్పటికీ పసిప్రాణాలను కాపాడుతూ వైద్య వృత్తిలో ఉంటూ ఎన్నో ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్న వారికి ప్రాణ దాతలుగా మిగిలిన వైద్యులను దేవుళ్ళుగా చూస్తున్న ఈ రోజుల్లో ప్రజాసేవకే డాక్టర్ ప్రసన్నలక్ష్మి ఆమె జీవితాన్ని అంకితం చేసి నేడు ఆత్మకూరు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక స్థానం సంపాదించడంతో పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారు

## హింసాత్మక ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు..

:-రాజకీయ పార్టీల వర్గీయులకు కౌన్సిలింగ్ ఇచ్చిన సిఐ..



**కోసిగి, జూన్ 1, ప్రభాతవార్త :** ఓట్ల లెక్కింపు సందర్భంగా జూన్ 4వ తేదిన ఎటువంటి విజయోత్సవ ర్యాలీలుకు, బాణాసంచా కాల్చటానికి గానీ,పబ్లిక్ మీటింగ్‌లకు ఆనీ ఎటువంటి అనుతులు లేవని కోసిగి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.ప్రసాద్ తెలిపారు.. శనివారం ఎస్ఐసతీష్‌కుమార్ అధ్యక్షతన పోలీసు స్టేషన్‌లో కోసిగి మండలంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలకుసిఐ ప్రసాద్ కౌన్సిలింగ్ ఇచ్చారు..ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అన్ని ప్రాంతాలలో సెక్షన్ 144 సిఆర్‌పిసి సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉన్నందున ప్రజలు ఏ ప్రాంతంలో కూడా నలుగురు అంతకంటే ఎక్కువగా గుంపులుగాఉండరాదన్నారు..ఉద్దేశ్యపూర్వకంగా ప్రత్యర్థి పార్టీ నాయకులను, కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం, సోషల్ మీడియాలో వదంతలు ప్రచారం చేయడం నేరం అని, అలా చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడంజరుగుతుందని హెచ్చరించారు..గతంలో నేరారోపణ ఉన్న వారిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు.. ఇక జూన్ 4న ఓట్ల లెక్కింపు రోజున ఎవరైనా హింసాత్మక ఘటనలకు పాల్పడితే కేసులు నమోదు చేసి రౌడీ షీట్లు ఓపెన్ చేసి వారి పేర్లు ఎని ్నకల జాబితాలో చేర్చబడుతుందన్నారు. కావున అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ పార్టీ కార్యకర్తలు, అభిమానులు హింసాత్మక చర్యలకు పాల్పడకుండా చూసి, అందరూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వారికి సహకరించాలన్నారు.. ఎక్కడ కూడా ఎలాంటి అల్లర్లు గానీ, దౌర్జన్యాలు గానీ చేయరాదన్నారు..పార్టీలు ఏవి గెలిచినా గెలిచిన వారితో గ్రామాభివృద్ధికి ప్రయాస పడాలన్నారు. కోసిగిలాంటి ప్రాంతంలో పనుల లేక ప్రజలు అల్లాడుతున్నారని, ఇలాంటి వాటిపై పోరాటం చేసి సాధించుకోవాలన్నారు..కాని ఇలాగే అల్లర్లకు, దౌర్జన్యాలకు పాల్పడుతుంటే మాత్రం బెయిల్ లేని కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని, దీంతో నిత్యం కోర్టుల చూట్టూ తిరగాల్సి వస్తుందని హెచ్చరించారు... కష్టపడి పనిచేసుకుని లక్షణంగా తిని ఇంట్లో ఉండి గ్రామ ప్రశాంతతకు సహకరించాలని సూచించారు..ముందు ముందుఇలాంటివి జరుగుకుండా చూసుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో ఎష్‌సబి ఎఎస్ఐ విజయ్‌కుమార్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## ఆంజనేయా..మాపై చూపు నీ దయా..

-ఘనంగా హనుమజ్జయంతి పూజలు..



**కోసిగి, జూన్ 1, ప్రభాతవార్త :** ఆంజనేయా.. నీ దయ మాపై చూపు అంటూ కోసిగిలో శ్రీరామ భక్త హనుమంతుడిని భక్తులు వేడుకున్నారు..హనుమజ్జయంతి సందర్భంగా కోసిగిలోని కడపాలెం ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకులు శ్రీనివాసులుఅలాగే మార్కండే యస్వామి దేవాలయం ప్రాంగణంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకులు వీరేష్‌స్వామి వారి ఆధ్వర్యంలో హనుమజ్జయంతి పూజలను నిర్వహించారు.. సాంప్రదా యంలో మంగళధ్వని వేద మంత్రాలనడుమ ఆంజనేయ స్వామికి విశేష పూజలు, ప్రత్యేక అర్చనలు, హోమంలు ఘనంగా నిర్వహించారు.. అనంతరం భక్తులతో సామూహిక సుందరకాండ పారాయణ, తమలపాకులతో అర్చన, సింధూరంతో అర్చన నిర్వహించి ఆంజనేయస్వామికి ధూప నైవేద్యం, దివ్య మంగళ హారతి మంత్ర పుష్పములు సమర్పించారు.. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేసారు..

## దూర విద్యకేంద్రం ద్వారా అన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులు

-వ్యవసాయ విద్య విస్తృత వ్యాప్తికి



**నంద్యాల విద్య, జూన్ 1, ప్రభాతవార్తః** భారతదేశంలో 100 శాతం అక్షరాస్యత సాధించే ఉద్దేశంతో దూర విద్యను ప్రోత్స హించి వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞా నాన్ని, నైపుణ్యతను పెంచుకొనుటకు ఆచార్య ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం దూర విద్య కేంద్రం ద్వారా వ్యవసాయ సంబంధిత సర్టిఫికేట్ కోర్సులను అందిస్తుంది. ఎంతో మంది వ్యవసాయ విద్యను అందుకోలేకపోతున్న రైతులు, మహిళలు వారి సామార్థ్యాన్ని పెంచుకొనుటకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తు స్వయం ఉపాధి కల్పించేందుకు ఈసర్టిఫికెట్ కోర్సులు ఉపయోగపడతాయన్నారు. అన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులు మిద్దెపై తోటల పెంపకం, పట్టుపురుగుల పెంపకం, జీవన ఎరువుల పెంపకం కోర్సులకు 8 వారాల వ్యవధి ఉంటుంది. ఈ ఏడాది జూలై, సెప్టెంబర్ మాసాల్లో ఈ కోర్సులు పూర్తిచేయవచ్చు. చదవగలిగి రాయగలిగిన వారు ఈకోర్సు రూ.1500 ఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలని సూచించారు. వయసు పరిమితి లేదని తెలిపారు. నమోదు చేసుకున్న అభ్యర్థులకు అన్‌లైన్ సదుపాయం కంప్యూటర్ లేదా అన్‌రాయిడ్ ఫోన్ కలిగి ఉండాలి. ప్రతివారంలో ఒకరోజు అన్‌లైన్ క్లాసులకు హాజరుకావాలి. అన్‌లైన్ క్లాసులకు 100 శాతం హాజరు ఉండాలి. పాఠ్యప్రణాళిక పుస్తకం ఇవ్వబడుతుంది. ఆసక్తిగల అభ్యర్థులు ఆచార్య ఎన్‌జిరంగా వ్యవసాయ వెబ్‌సైట్‌ను సందర్శించి నమోదు పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకోని పూర్తి వివరాలు నింపి ఫీజుతో పాటు గుంటూరులో ఉన్న ఆచార్య ఎన్‌జిరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పంపాలని సూచించారు. అవసరమైతే ఈఫోన్ నంబరు 8008788776ను సంప్రదించాలని నిర్వాహకులు పేర్కొన్నారు.

## వెల్దుర్తిలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

- విత్తన విక్రయ దుకాణం,గోడౌన్‌లలో ఆకస్మిక తనిఖీలు....



**వెల్దుర్తి,జూన్2,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని విత ్తన,పిచికారి మందుల దుకాణాన్ని శనివారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కేశవరెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డిలు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.మండల వ్యవసాయాధికారి ఏఓ అక్బర్‌బాషతో కలిసి పట్టణంలోని బాలాజీ సీడ్స్,ఫెస్టీసైడ్స్ దుకాణాన్ని వారు తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.గోడౌన్‌ను తనిఖీ చేశారు.ఆ దుకాణంలో స్టాక్ రిజిష్టర్‌లో నమోదు చేయని ఆముదం విత్తనాలు రూ.3లక్షల29వేల 30 రుపాయల విలువ గలవి అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు.రైతులకు తప్పనిసరిగా లాట్‌నెంబర్‌తో పాటు బిల్లు వేసి ఇవ్వాలన్నారు.ఎంఆర్‌పి కంటె అధిక ధరలకు అమ్మరాదన్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**మంత్రాలయం, జూన్ 1,ప్రభాతవార్త:**నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.గంగపుత్రసంఘం అధ్యక్షులు శాంతయ్య,సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య,బొంబాయి శివ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల సందర్భంగా పాతూరులో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వద్దనుండి శ్రీ రాఘవే ంద్రస్వా మి సర్కిల్ మీదుగా గ్రామ శివారులో ఉన్న శ్రీ కొండాపురం ఆంజనేయస్వామి దేవాలయం వరకు అశేష భక్తులమధ్య స్వామివారిని పల్లకిలో ఊరేగిస్తూ తీసుకెళ్ళారు.అనంతరం స్వామివారికి ఆలయ పండితులు,పురోహితుల ఆధ్యక్షతనగంగపూజ,ఆకుపూజ,మంగళ హారతి తదితర పూజలను నిర్వహించారు.అనంతరం భక్తులు స్వామివారికి మొక్కులు తీర్చుకొని నైవేద్యాలు సమర్పించారు.తరలివచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు.

## రాఘవేంద్రరెడ్డి గెలవాలని పంచముఖికి పాదయాత్ర



**మంత్రాలయం,జూన్ 1,ప్రభాతవార్త:**మంత్రాలయం నియోజకవర్గ ఉమ్మడి ఎంఎల్‌ఏ అభ్యర్థి రాఘ వేంద్రరెడ్డి ఎంఎల్‌ఏగా గెలవాలని కోరుతూ టిడిపి కార్యకర్తలు శనివారం పాదయాత్ర చేపట్టారు. మంత్రాలయం మండల పరిధిలోని వి.తిమ్మాపురం గ్రామానికి చెందిన రాఘవేంద్రరెడ్డి అభిమానులు తిమ్మప్ప,గోపాల్,రమేష్,రంగనాథ్ తదితరులు ఈ పాదయాత్ర చేశారు.వి.తిమ్మాపురం గ్రామంనుండి మాధవరం గ్రామం మీదుగా పంచముఖి గ్రామం వరకు పాదయాత్రగా వెళ్ళి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలంప్రాజెక్టు,జూన్01,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)శనివారంనాడు శ్రీశివశ్రీశర్మ మాడుగుల,కడప వారిచే హనుమద్వైభవం పై ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ప్రవచన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## శ్రీశైలంలో ఘనంగా హనుమాన్ జయంతి





**శ్రీశైలంప్రాజెక్టు,జూన్01,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో పాతాళగంగ మార్గలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామివారి ఆలయంలో హనుమాన్‌జయంతిని పురస్కరించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి.లో కల్యాణం కోస ం జరిపిన ఈ విశేష పూజలలో భాగంగా ముందు దేశం శాంతి సౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని,జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి,వారికి అకాల మరణాలు కలుగకుండా ఉండాలని,దేశంలో అగ్ని వాహన ప్రమాదాలు మొదలైనవి జరుగకుండా ఉండాలని అర్చకులు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ జరిపించబడింది.అనంతరం ఆంజనేయస్వామివారికి ఆయా సూక్తాలతో పంచామృతాభిషేకం,జలాభిషేకం జరిపించబడ్డాయి.తరువాత స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అష్టోత్తరపూజ,నాగవల్లిదళపూజ (ఆకుపూజ)వడమాల సమర్పణ,పుష్పార్చన జరిపించబడింది.ఈ కార్యక్రమంలో శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహాణాదికారి డి.పెద్దిరాజు,సంబందిత అధికారులు,అర్చకస్వాములు,వేదపండింతులు తదితరులు పాల్గోన్నారు.

## మంత్రాలయం నియోజకవర్గంలో పందెంరాయుళ్ళు

**మంత్రాలయం,జూన్ 1,ప్రభాతవార్త:**మంత్రాలయం నియోజకవర్గంలో రాజకీయం మరోసారి వేడెక్కింది.వైసిపి,టిడిపి కార్యకర్తల సవాళ్ళు,ప్రతి సవాళ్ళతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.మా నాయకుడు గెలుస్తాడంటే కాదు మా నాయకుడే గెలుస్తాడంటూ ఇద్దరు కార్యకర్తలు సవాళ్ళు,ప్రతి సవాళ్ళు చేసుకున్నారు.ఇరు పార్టీల కార్యకర్తలు బహిరంగంగానే పందేనికి కాలుదువ్వుతుంటే మంత్రాలయం పోలీసులు టిడిపి నాయకులపై కేసు నమోదు చేశారు.వివరాల మేరకుమండల కేంద్రమైన కోసిగి పట్టణానికి చెందిన మాజీ జడ్‌పిటిసి మంగమ్మ మంత్రాలయం ఎంఎల్‌ఏగా బాలనాగిరెడ్డి,సిఎంగా జగన్ గెలుసా ్తరని రూ.20 లక్షలు పందెం కాస్తానని శుక్రవారం కోసిగిలో బహిరంగంగానే తెలియజేసింది.టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఎవరైనా ఉంటే శనివారం కోసిగిలోఉన్న యల్లమ్మ దేవాలయం వద్దకు రావాలని వీడియో రూంలో తెలియజేసింది.ఈ సవాళును స్వీకరించిన మంత్రాలయం మండలం వగరూరు గ్రామానికి చెందిన మ్రడి చిన్నన్న అనే టిడిపి కార్యకర్త మంత్రాలయం ఎంఎల్‌ఏగా రాఘవేంద్రరెడ్డి గెలుస్తాడంటూ కావాలంటూ పందెంగా తనకున్న రూ.50 లక్షలు విలువైన భూమిని కాస్తానని తెలియజేశారు.అయితే ఇది నిబంధనల మేరకు బహిరంగంగా పందెం కాయకూడదంటూ మంత్రాలయం పోలీసులు టిడిపి కార్యకర్త చిన ్నన్నతో పాటు మరో ఇద్దరు మొత్తం ముగ్గురు టిడిపి కార్యకర్తలపై బైండోవర్ కేసు నమోదు చేశారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు



**వెలుగోడు,జూన్ 1,ప్రభాతవార్త:** శ్రీహనుమాన్ జయంతి పురష్కారించుకొని పట్టణంలోని శ్రీలక్ష్మి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం అభయాంజనేయస్వామికి వివిధ రకాల సుగంధద్రవ్యాలతో అభిషేకం, ఆకు పూజలతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. అనంతర సుందరకాండ పారయణతో హో మాలు నిర్వహించారు. అనంతర భక్తులకు తీర్థప్రసాదలు, అనంతరం అన్నదాన వితరణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు, కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## వెల్దురిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**వెల్దుర్తి,జూన్1,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి,మదార్‌పురం,కొసనాపల్లి,రామళ్లకోట, పుల్లగుమ్మి, చెర్లకొత్తూరు,కలుగోట్ల తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం అశేషభక్తుల నడుమ ఆయా ఆలయ కమిటీ కార్యవర ్గ సభ్యులు గ్రామపెద్దలతో కలిసి ఘనంగా నిర్వహించారు.వెల్దుర్తి పట్టణంలోని 1వ వార్డులో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో,గ్రామంలోని వడ్లదాది వద్ద గల స్వామివారి ఆలయంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై పూజలు చేశారు.అదేవిధంగా వెల్దుర్తి పట్టణ సమీపంలోని జాతీయరహదారి ప్రక్కన నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి ఆలయానికి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి,సొసైటీ అధ్యక్షులు కంగాటి వంశీధర్‌రెడ్డి, కుటుంబసభ్యులతో కలిసి హాజరై ఆంజనేయస్వామికి ప్రత్యేకపూజలు చేశారు.ఆలయ మర్యాదలతో గురుస్వామి రామాంజనేయులు స్వాగతం పలికి పూజాకార్యక్రమాల అనంతరం మహిళ భక్తులచే శాలువ,పూలమాలతో ఎమ్మెల్యే శ్రీదేవిని సన్మానించారు.అనంతరం ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు చేశారు.శ్రీరామ నామ జపంతో ఆ ప్రాంతమంతా రామమయం అయ్యింది. భక్తులందరికి అన్నదానం ఏర్పాటుచేశారు.భక్తులందరికి తీర్థ ప్రసాదాలు అందించారు.హనుమాన్ చాలీసాను 27 సార్లు పాడారు.ఈ కార ్యక్రమంలో గ్రామపెద్దలు బొమ్మన శివశంకర్‌రెడ్డి,బలరాంగౌడ్, వెంకనాయుడు,అభయాంజనేయస్వామి ఆలయ కమిటీ గురుస్వామి రామాంజనేయులు,లలిత పీఠం మేడా సుబ్రహ్మణ్యం,పాండురంగస్వామి పీఠాధిపతి ఎల్లప్పస్వామి, భీమలింగేశ్వరస్వామి ధర్మకర్త లక్ష్మీరెడ్డి,కుమారస్వామి,రామచంద్రారెడ్డి,శ్రీనివాసరెడ్డి,కె.తిమ్మయ్య, ఐరన్‌షాపు రాము ఆచారి,డాక్టర్. రఘునాథరెడ్డి,గోల్డ్‌షాపు రమణాచారి,హెల్పింగ్‌హ్యాండ్స్ హరిసింహానాయుడు,పామయ్య యాదవ్, గోవిందుస్వామి,అయ్యప్పస్వామి ఆలయ కమిటీ కార్యదర్శి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకల్లో పాల్గొన్న అల్లూరి వెంకటపతిరాజు



**కౌతాళంరూరల్, జూన్01, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలో శనివారం హనుమాన్ జన్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయిబ్రాహ్మణసేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ అనంత మంగళ మారుతీ సాయిరాం దేవాలయంలో నిర్వహించి, కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే తెలుగు రైతు జిల్లా కార్యదర్శి అల్లూరి వెంకటపతిరాజు, ఆర్ఎంపీ డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రాజానంద్, నరసప్ప తదితరులు పాల్గొని హనుమాన్‌కు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి కౌతాళం మండల నాయి బ్రాహ్మణ సేవాసంఘం సభ్యులు శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అల్లూరి వెంకటపతిరాజు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండాలన్నారు. హనుమాన్ ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.

## క్రీడా భారతి కర్నూలు జిల్లా కమిటీ ఎన్నిక



**కర్నూలు హాస్పిటల్, జూన్ 1, ప్రభాతవార్తః** క్రీడాభారతి కర్నూలు జిల్లా నూతన కమిటీ ఎన్నిక శనివారం కర్నూలు నగరంలోని కేశవ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఏకగ్రీవంగా జరిగాయి. ఈఎన్నికకు రాష్ట్ర పరిశీలకులుగా క్రీడాభారతి ఆంధ్రప్రదేశ్‌శాఖ సంయుక్త కార్యదర్శి సురేంద్ర పాల్గొన్నారు. నూతన కమిటీకి జిల్లా అధ్యక్షుడిగా డి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా టీ నాగేశ్వరీ, కోశాధికారిగా యోగచార్య అవినాష్ శెట్టి, ఉపాధ్యక్షులుగా పి కోదండరామయ్య, ఎస్ శివప్రసాద్‌రావు, సంయుక్త కార్యదర్శులుగా వజ్రరాజు, డా.ప్రవీణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా షేక్ దివాన్, శ్రీనివాసులు, ఈశ్వర్‌నాయుడు, ఝాన్సీ, దస్తగిరమ్మ, అమరేష్‌లు ఎన్నికయ్యారు. అంతకు ముందు హనుమాన్ జయంతిని పురష్కరించుకొని హనుమంతుని చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభగల క్రీడాకారులను చైతన్యపరిచి వారిని ప్రొత్సహించమే క్రీడాభారతి లక్ష్యమని నూతన కమిటీ తెలిపింది.

## ఘనంగా ఆంజనేయుడి జన్మదినోత్సవ వేడుకలు....

- హనుమాన్ ఆలయాలకు భారీగా తరలివచ్చిన భక్తులు

- ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన పంచముఖీ ఆంజనేయస్వామి



**గడివేముల, జూన్01, ప్రభాతవార్త;** గడివేముల మండలవ్యాప్తంగా శనివారంనాడు హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు ఆంజనేయస్వామి ఆలయాల్లో ఘనంగా జరిగాయి. మండలకేంద్రమైన గడివేములలోని పంచముఖీ ఆంజనేయస్వామి ఆలయం, శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయంలో ఆంజనేయస్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. స్థానిక పంచముఖీ ఆంజనేయస్వామి దేవాలయంలో గ్రామ ప్రధాన అర్చకులు ఆలయ పూజారి కొండూరు ఆదినారాయణశర్మ స్వామివారికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం పంచామృతాభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా వివిధ రకాల పుష్పాలతో అలంకరించి, రకరకాల పండ్లు నివేదించి, వడలతో తయారు చేసిన దండను స్వామివారికి సమర్పించారు. స్వామికి ఆకుపూజ చేసి ప్రత్యేకంగా తయారు చేసిన ప్రసాదంను స్వామి వద్ద నివేదించారు. భక్తులు ఉదయం నుంచి పెద్ద ఎత్తున ఆలయంకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారి దర్శనార్థం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**నందికొట్కూరు,జూన్ 1,ప్రభాతవార్త:** పట్టణంలోని కోట శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మిరెడ్డి మరియు సభ్యుల ఆధ్వర ంలో హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం స్వామివారికి పాలు పండ్లు వివిధ సుగంధద్రవ్యాలతో అభిషేకం, అకు పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందరు. సాయంత్రం రామాలయం కమిటీ ఆధ్వర ంలో శ్రీవీర హనుమాన్ శోభాయాత్ర జరిగింది.

## కేశవరెడ్డి, నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

-ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఎ, పిడిఎస్‌యూ డిమాండ్




**కర్నూలు విద్య, జూన్ 1, ప్రభాతవార్త ః** ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమ అడ్మిషన్లు, ముందస్తు ఫీజులు కట్టించుకుంటున్న కేశవరెడ్డి, నారాయణ విద్యాసంస్థలపై డిఈఓ చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఎ, పిడిఎస్‌యూలు డిమాండ్ చేశాయి. శనివారం బుధవారపేటలో ఉన్న నారాయణ పాఠశాలలో అక్రమ అడ్మిషన్లు అడ్డుకొని పాఠ్యపుస్తకాలతో ధర్నా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా కృష్ణానగర్‌లోని కేశవరెడ్డి పాఠశాల ముందు అక్రమ అడ్మిషన్లకు నిరసనగా ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న, ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి ఏ నాగరాజు, పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు రమణలు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఇప్పటికే అనేక విద్యాసంస్థలు విద్యను పూర్తిగ భ్రష్టు పట్టిస్తు ఉన్నాయని ఎక్కువగా నారాయణ విద్యాసంస్థలు ఇష్టానసారంగా పాఠశాలలు నడుపుతున్నారని అదేవిధంగా కేశవరెడ్డి విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి ముందస్తు అడ్మిషన్లుచేస్తు ముందున్నటువంటి విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి వేధిస్తు ఫీజులు ముందుగానే కట్టాలని లేనిపక్షంలో టీసీలు తీసుకుపోండి అంటూ తేగేసి చెప్తున్నారని కష్ణానగర్‌లో ఉన్నటువంటి కేశవరెడ్డి విద్యాసంస్థకు కనీసం ఆట స్థలం కానీ, మౌలిక వసతులు లేవని బుధవార పేటలోని నారాయణ పాఠశాలకు ఆట స్థలం కానీ, పార్కింగ్ స్థలం, మౌలిక సదుపాయాలు లేవని ఇటువంటి వాటి గుర్తింపు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. టెక్నో, ఈ టెక్నో ఓలంపియాడ్, మెడికల్, సిఓ కోర్సుల పేరుతో అక్రమ ఫీజుల దోపిడి చేస్తున్నారని వారు అవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కమరి ్షయల్ బిల్డింగ్‌ల్లో క్లాసులు నిర్వహిస్తు అక్రమ అడ్మిషన్లు చేస్తున్నటువంటి కళశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాలకు పూనుకుంటామని ఉద్యమాలలో ఏమిజరిగినా నైతిక బాధ్యత డిఈఓ వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర అధ్యక్షులు దామోదర్, ఏఐఎస్ఎ నగర కార్యదర్శి నాని, ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు అజయ్, అభి, ఉదయ్ యాదవ్, వరుణ్, వెంకట్ యాదవ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు



**కోడుమూరు,జూన్ 1, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలో ఆయా గ్రామాలల్లో వెలసిన శ్రీ ఆంజినేయ స్వామి సన్నిధిల్లో శనివారం వైభవంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు జరిగాయి. ఉదయం నుంచి రాత్రి వరకు శ్రీ హనుమాన్ ఆలయ సన్నిధిల్లో భక్తులు భారీగా తరలివచ్చి విశేషంగా పూజలు గావించారు. మండలంలోని వెంకటగిరి గ్రామంలో వెలసిన శ్రీ గిడ్డాంజినేయ స్వామి సన్నిధిలో స్వామి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాజకీయ పురప్రముఖులు హాజరై స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జు కోట్ల హరిచక్రపాణిరెడ్డి దంపతులు స్వామికి విశేషంగా పూజలు, హోమ కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా స్థానిక ఎంపిడివో కార్యాలయం,ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో వెలసిన శ్రీ అభయ ఆంజినేయ స్వామి సన్నిధిలో కూడా జయంతి వేడుకలను నిర్వహించారు. జయంతి సందర్భంగా స్వామి నిర్వాహణ కమిటి సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు.

## స్నేహమేరా జీవితమని నిరూపించిన మిత్రులు

### మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన సహచరులు



**ప్యాపిలి జూన్1(ప్రభాతవార్త):** పాఠశాలలో కలిసి చదువుకున్న బాల్యస్నేహితులు తమ మిత్రధర్మాన్ని నిర్వహించి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. 2000 సంవత్సరంలో పదవతరగతి చదివిన బళ్ళారి శ్రీనివాసులు గత నెల అనారోగ్య కారణంగా మృతి చెందారు. బాల్య స్నేహితున్ని కోల్పోయిన సహచరులు మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు. స్నేహితులు కలిసికట్టుగా సహచర మిత్రులను కలిసి వసూలు చేసిన రూ7,20,000లను శనివారం మృతి చెందిన స్నేహితుని అమ్మాయి జయశ్రీ, తల్లి సుజాత పేరిట రాయలసీమ గ్రామీణ బ్యాంకులో పిక్స్ డిపాజిట్ చేసి పత్రాలను అందింఆరు. అదే విధంగా స్నేహితుని కుటుంబానికి అవసరమైన నిత్యావసర సరుకులను అందించి మానవత్వాన్ని చాటుకుని స్నేహధర్మాన్ని నిర్వర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాసులు మృతి వల్ల బాల్య స్నేహితున్ని కోల్పోయామని, అతని కుటుంబానికి అండగా నిలుస్తామని ప్రకటించారు. పిల్లలను చదివించడానికి ఆర్డీటి సంస్థ సానుకూలంగా స్పందించిందని తెలిపారు. తమతో పాటు చదివిన సహచరులకు ఎటువంటి కష్టం వచ్చినా అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమేష్‌యాదవ్, సాధిక్‌వలి, ఎన్.శ్రీను, పవన్, సుంకన్న, పుల్లయ్య, జయచంద్ర, రాంగోపాల్, చంద్రశేఖర్, విజయరంగారెడ్డి, వినోద్, నూర్‌బాష, రమేష్, రవి, ఎన్.శ్రీనివాసులు, రాఘవరెడ్డి, కొలిమిగుండ్ల, జగదీష్, ఆర్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు



**బేతంచెర్ల ,జూన్ 1, ప్రభాతవార్త:** పట్టణంలోని సరస్వతి శిశుమందిరం సమీపంలో హనుమాన్‌నగర్‌కు వెళ్లే దారిలో గల రైల్వే బ్రిడ్జి వద్ద మృతి చెందిన అనాథ వ్యక్తి(50) మృతదేహానికి ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వన్నూరు బాషా వారి బృందం శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా దర్యాప్తు అనంతరం వ్యక్తి తాలుకు ఎవరులేరని అనాథగా గుర్తించి అంత్యక్రియలు నిర్వహించాల్సిందిగా పోలీసులు ఆదేశించడంతో తాము అంత్యక్రియలు నిర్వహించినట్లు వన్నూరు బాషా తెలిపారు. ఆయనతోపాటు బృందం సభ్యులు నాగేశ్వరరెడ్డి, లక్ష్మిరాఘవ, యూసుఫ్, అక్బర్, మహేష్, మాబాషా తదితరులు ఉన్నారు.

# స్నేహం కోసం..

### :-ఆసుపత్రిలో ఉన్న స్నేహితుడికి ఆర్థిక సాయం చేసిన మిత్రులు..

### :-ఆపదలో ఆదుకున్న వాడే నిజమైన స్నేహితులు..



**కోసిగి, జూన్ 1, ప్రభాతవార్త :**
స్నేహమేరా జీవితం..స్నేహమేరా శాశ్వతం.. అంటూ ఆ మిత్రులు ఆపదలో ఉన్న తోటి మిత్రుడిని ఆర్థికంగాఆదుకుని తమ స్నేహానికి ఉన్న విలువను చూపించారు.. ఆరోగ్యం సరిగా లేక కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కురువ ఉరుకుంద అనే మిత్రున్ని ఆదుకునేందుకు స్నేహం కోసం అందరు చేయి చేయి కలిపారు.విషయం తెలుకున్న తమతో చదువుకున్న మిత్రులు అందరూ శనివారం కర్నూలుకు వెళ్లి తాము పోగు చేసిన ఆర్థిక సాయంను అందించారు..
**ఆ స్నేహం వివరాలను తెలుసుకోవాలంటే..** కోసిగి మండల పరిధిలోని దొడ్డిబెళగల్ గ్రామానికి చెందిన కురువ వీరేష్ వికలాంగుడు..డిగ్రీ, బియిడి చేసి ఇంటి వద్దనే ట్యూషన్ చెప్పుకుంటూ కాలం గడిపేవాడు.కాగా గత వారం క్రితం హైబీపీ వచ్చి కాలు చేతులు పడిపోయాయి..దీంతో ఏమి దిక్కుతోచన పరిస్థితుల్లోభార్య కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు..అక్కడ పరిస్థితి విషమించడంతో ఐసీయుకి తరలించడంతోఅక్కడ మాటలు రాకుండ, ఆలోచన లేకుండ పడిపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.. అయితేఈ విషయం తెలుసుకున్న తోటి మిత్రులు అంటే పూర్వ విద్యార్థులు రామకృష్ణ, చిదానంద, రామాంజినేయులు, దినేష్, హనుమంతు, హుస్సేన్‌బాషలు తన మిత్రుడికి సాయం చేసే నేపథ్యంలో చేయి చేయి కలిపారు.. సొంతడబ్బులను జమచేసుకున్నారు.. అందరు కలిపి సుమారు రూ.30వేల వరకు పోగు చేసుకుని కర్నూలుకు వెళ్లితన మిత్రుడిని పరమర్శించి తాము సేకరించిన నగదు రూ.30వేలను అతనికి అందించి తమ స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు.. గతంలో తాము చదివిన పాఠశాల, తాము చేసిన అల్లరి గురించి మిత్రునికి తెలిపి ఓదార్చారు..తమ మిత్రుడు ఉరుకుంద వెంట తాము ఉంటామని అతనికి భరోసా ఇచ్చారు..

# పాణ్యం నియోజకవర్గ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

## పాణ్యం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, జూన్ 01, ప్రభాతవార్త :** పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పాణ్యం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి/జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తెలిపారు.శనివారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీలోని పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి ఇంజనీరింగ్ బ్లాక్ లోని కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియా సెంటర్ ను పాణ్యం రిటర్నింగ్ అధికారి/జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సందర్శించారు. ఈ సందర్భంగా పాణ్యం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి/జాయింట్ కలెక్టర్ ముందుగా ఇంజనీరింగ్ బ్లాక్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించి ఎంట్రీ రిజిష్టర్ లో సంతకం చేశారు. అనంతరం కౌంటింగ్ హాలును పరిశీలించి అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా కౌంటింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పాటు సిసి కెమెరాల పర్యవేక్షణలో పూర్తి ప్రక్రియను పరిశీలించడం జరుగుతుందన్నారు. పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ హాలులో 14 టేబుల్స్ ఏర్పాటు చేశామని తద్వారా 26 రౌండ్లలతో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు రౌండ్స్ వారిగా



మీడియా సెంటర్ కు చేరవేసి సమాచార పౌర సంబంధాల శాఖ వారిచే మీడియాకు రిలీజ్ చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. జాయింట్ కలెక్టర్ వెంట కల్లూరు తహాశీల్దార్ మునివేలు పాల్గొన్నారు.

# హిందూ యువతకు మార్గనిర్ధేశం చేసేది బజరంగ్ దళ్ మాత్రమే

**కరూ ్నలు విద్య, జూన్ 1, ప్రభాతవార్త:** హిందూ యువతకు మార్గనిర్దేశం చేసేది బజరంగ్ దళ్ మాత్రమేనని కర్నూలు నగరంలోని ప్రముఖులు, కుల సంఘాల నాయకులు ధార్మిక సంస్థ ప్రతినిధులు పాల్గొన ్న కార్యక్రమంలో సంఘటన మహామంత్రి గుమ్మళ్ళ సత్యంజీ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ దేశ ప్రగతినైనా నిర్దేశించేది ఆ దేశపు యువతేనని ప్రపంచంలోనే అత్యధికంగా యువకులు కలిగిన దేశం భారతదేశమని కానీ ఈదేశంలో యువత రాజకీయ, సామాజిక కారణాలతో వ్యవసనాలకు బానిసలుగా మారి భవిష్యత్తు నిర్వీర్యం అవడం శోచనీయమని దీనికి చరమగీతం పాడాల్సి న అవసరం ఉందన్నారు.గత ఏడు రోజులుగా దక్షిణాంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుండి వచ్చిన 200 మంది యువకులు ఇక్కడ నేర్చుకున్న వివిధ రకాల శారీరక వ్యాయామాలు, నియుద్ధ (కరాటే) దండ (కర్రసాము) సూర్యనమస్కారాలు వంటి స్వీయ రక్షణ యుద్ధ విద్యలు అద్భుతంగా ప్రదర్శించారు. మరో ముఖ్య అతిథి కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ, విష్ణువర్ధన్‌రెడ్డిలు శౌర్య ప్రశిక్షణా వర్గలో పాల్గొన్న కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ శిక్షణతో మీ పని ప్రారంభమయింది మీప్రాంతాల్లో బజరంగ్ దళ్ యొక్క సైన్యాన్ని పెంచే పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో




విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కోశాధికారి సందడి మహేశ్వర్, బజరంగ్ దళ్ తూముకుంట ప్రతాపరెడ్డి, కో కన్వీనర్ పోలేపల్లి సందీప్, ప్రాంత టోలి సభ్యులు పెంచల్‌రెడ్డి, రవీ శశికుమార్, కమ్మయ్య, పిచ్చయ్య విభాగ్ బజరంగ్‌దళ్ కన్వీనర్ నీలి నరసింహ, ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యకొరిణి సభ్యులు సుబ్బలక్ష్మయ్య, ధర్మ ప్రసార్ కన్వీనర్ కాళంగిరి విజయుడు, జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, సహకార్యదర్శులు గూడూరు గిరిబాబు, ఈపూరి నాగరాజు, నంద్యాల జిల్లా సహకార్యదర్శి రామకృష్ణ, బిజెపి నాయకులు బివి సుబ్బారెడ్డి, సి వీరప్ప, నాగప్ప, భూపాలాచారి, 145 మంది శిక్షార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా హన్‌మాన్ జయంతి వేడుకలు



**కొత్తపల్లి,జూన్1,ప్రభాతవార్త :** మండలంలోని కొత్తపల్లి,గువ్వలకుంట్ల,దుద్యాల,కొక్కెరంచ,ఎదురుపాడు అయా గ్రామాల ఆంజనేయ స్వామి ఆలయాలలో హనుమాన్ జయంతి వేడుకలు చైత్రమాసం శుక్లపక్షము వసంతఋతువు వైశాఖమాసము శనివారం ఘనంగా నిర్వహించారు.మండలంలోని ఎదురుపాడు గ్రామంలో వెలసిన శ్రీ సీతా,రామాంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి వారికి ఆలయ అర్చకులు హరికృష్ణ జలాభిషేకం,కుంకుమార్చన,పుష్పార్చన,పుష్పాలంకరణ ఆకు పూజ, వడమాల,గంధం అలంకరణ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని కాయ,కర్పూరము సమర్పించి మొక్కులు తీర్చుకొని బెల్లం పానకం,తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం భజన భక్తులు ఆలయంలో భజనకార్యక్రమం నిర్వహించారు.

## విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవు - సీఐ గంటా సుబ్బారావు



**బనగానపల్లె ,జూన్ 1, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల పై ఎగ్జిట్ పోల్స్ విడుదల చేసిన ఫలితాల పై ఎటువంటి విద్వేషాలు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదని బనగానపల్లె సీఐ గంటా సుబ్బారావు హెచ్చరించారు. శనివారం గంటా సుబ్బారావు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ఫలితాల పై వివిధ సర్వే సంస్థలు విడుదల చేసిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను బట్టి సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టకూడదన్నారు. అలాగే జూన్ 4వ తేదిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల రోజున ఎటువంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని షాపులు బంద్ చేయాలని ఆయన కోరారు. అలాగే ఆ రోజు 144 సెక్షన్‌తోపాటు 30 పోలీస్‌యాక్ట్ అమలు ఉంటుందని ఆయన తెలిపారు. శాంతిభద్రతలకు, ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తే అటువంటి వారి పై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గెలిచిన అభ్యర్థుల విజయోత్సవ ర్యాలీలు, క్రాకర్స్ కాల్చడం, గుంపులు ఉండడం చేయకూడదని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఎవరు కూడా శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే అటువంటి వారి పై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కౌంటింగ్ రోజున రౌడీషీటర్లనుప ఎవరి ఇంట్లో వారే ఉండాలని హెచ్చరించడం జరిగిందని పొరపాటున బయట తిరగకూడదన్నారు. ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, బాణసంచా కాల్చినా, సంబరాలు చేసుకున్నా, గొడవలు, సమస్యలు తలెత్తిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ గంటా సుబ్బారావు హెచ్చరించారు.

## హోటల్ మేనేజ్మెంట్ కోర్సులకు ధరఖాస్తులు



**నంద్యాల విద్య, జూన్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉండి స్వయం ఉపాధి కోర్సులకు హోటల్ మేనేజ్మెంట్ విద్య ఎంతో ఉపయోగపడుతుందని పర్యాటక మంత్రిత్వశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈనెల 21వ తేదిలోపు ధరఖాస్తులను అందించాలని సూచించారు. ఇంటర్, డి గ్రీ పూర్తిచేయాలని మధ్యలో చదువు ముగించి పూర్తిచేయని వారు అభ్యర్థులు 6 నెలల నుంచి మూడు సంవత ్సరాలున్న వివిధ కోర్సులకు ధరశాస్తు చేసుకోవచ్చని సూచించారు. క్యాటరీ టెక్నాలజి, అప్లయిడ్ న్యూట్రిషియన్ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి విదేశాల్లో జాబ్‌చేసే అవకాశం కూడ లభిస్తుందని పేర్కొంటున్నారు. వివిధ రకాల కోర్సులకు సంబంధించి కళాశాలల్లో థియరీ క్లాసెస్ శిక్షణతో పాటు పెద్ద ఫైవ్‌స్టార్ హోటల్స్‌లో ప్రాక్టికల్స్ దా ్వరా పూర్తి శిక్షణ ఇచ్చి వారి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. తిరుపతి పట్టణంలోని స్థానిక అలిపిరి జూపార్కురోడ్డులో స్టేట్ ఇన్టిట్యూషన్ అఫ్ హోటల్ మేనేజ్మెంట్ కోర్సులు లభించనున్నాయి. భారత ప్రభుత్వం అధ్వర ్యంలో పర్యాటకశాఖ మంత్రిత్వశాఖ నిర్వహణలో ఈకళాశాల నిర్వహిస్తున్నారు. ఇతర సమాచారం కోసం ఈ ఫోన్‌నంబర్లను సంప్రదించాలని ఫోన్ నం.9701343846 సంప్రదించాలన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### - ఆలయాలకు పోటెత్తిన భక్తులు - అన్నదాన కార్యక్రమాలు



**బనగానపల్లె ,జూన్ 1, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం, రవ్వలకొండ పై వెలసిన శ్రీ బాలాంజనేయస్వామి దేవాలయం, కొండపేట శ్రీ పెద్దాంజనేయస్వామి దేవస్థానాల ఆలయ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నుంచే విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబయ్యాయి. శనివారం ఆలయ ప్రధాన అర్చకులతో వివిధ ఫల పుష్పాలతో శోభాలంకృతుడై పంచామృతాభిషేకాలతో పూజలందుకున్న స్వామివారిని ఉదయం నుంచే భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. పట్టణంలోనే కాకుండా మండలంలోని పలుకూరు, పాతపాడు, జోలాపురం, నందవరం గ్రామాల్లో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసి పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## తాగునీటి ఎద్దడికి ముందస్తు చర్యలు చేపట్టండి



**చాగలమర్రి ,జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపిపి వీరభద్రుడు కోరారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిడివో సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి వీరభద్రుడు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పలు శాఖల మండలస్థాయి అధికారులు హాజరై ఆయా శాఖల పై వివరించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పనుల్లో అధికారులు అలసత్వం వహించకుండా పూర్తి చేయాలన్నారు. గ్రామ పంచాయితీల్లో పర్యటించి ఎక్కడ నీటి ఎద్దడి ఉన్న గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముల్లా మహమ్మద్ రఫి, పి.ఆశీర్వదమ్మ, ఏవో రంగనేతాజీ, వైద్యాధికారి ఇమ్రాన్, పశువైద్యాధికారి సాయిబాబా, దీపకుమారి, ఏవో రాజశేఖర్, ఏఈలు కొండారెడ్డి, షాజహాన్, జగ్గయ్య, ఫారెస్టర్ శ్రీనివాసులు నాయుడు, వెలుగు ఏపీఎం నాగమ్మ, ఎంపిటిసిలు లక్ష్మిరెడ్డి, నరసింహులు, వెంకటరాముడు, ఎద్దుల రాజేశ్వరి, బేబమ్మ, షాహీదా, శంషాద్, సర్పంచ్‌లు బాలీశ్వరరెడ్డి, గోవిందయ్య, లక్ష్మిదేవి, కార్యదర్శులు దస్తగిరి, వెంకటేశ్వర్లు, సబియా పర్వీన్, స్వర్ణకుమార్, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాములు దగ్ధం



**బేతంచెర్ల ,జూన్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంబాపురంలో 31వ తేది అర్ధరాత్రి గడ్డివాములకు నిప్పంటుకుని కాలి బూడిదైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల మేరకు గ్రామానికి చెందిన అల్లూరు మద్దిలేటి, అల్లూరు గోపాల్ అనే రైతులకు గ్రామంలోని ఎస్సీ కాలనీ సమీపంలో కల్లందొడ్డిలో పశుగ్రాసం కోసం గడ్డివాములు వేసుకున్నారు. అర్ధరాత్రి వేళ గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారో లేక ప్రమాదవశాత్తూ నిప్పంటుకుని గడ్డివాములు దగ్ధమయ్యాయో తెలియదుకాని తీవ్రంగా నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. రాత్రి వేళల్లో నిప్పంటుకోవడంతో ప్రమాదాన్ని గుర్తించే లోగా గడ్డివాములు పూర్తిగా కాలి బూడిదయ్యాయని రైతులు, గ్రామస్థులు వాపోయారు.